Literacy for a Billion

Movie: Srivaru
Year: 1985

Song: Paduleka Theega Molavadu
Lyricist:

పాదులేకా
తీగ మొలవదు

పందిరిలేకా
పైకి పాకదు
పాదులేకా
తీగ మొలవదు
పందిరిలేకా
పైకి పాకదు

పాదేమో అమ్మా
పందిరేమో నాన్నా
ఇద్దురూ కలవకుంటె
ముద్దుబిడ్డ ఎమౌతుందీ

పాదులేకా
తీగ మొలవదు
పందిరిలేకా
పైకి పాకదు

అమ్మ ఒడిలోన ఊగితే
జోలపాట
నాన్న భుజమెక్కి ఆడితే
అల్లరాట

అమ్మ ముద్దిస్తే తీయని
తేనె ఊట
నాన్న తోడుంటే ఇల్లంత
పూలతోట

పాడింది అమ్మా
పెరిగింది బొమ్మా
ఆడించు నాన్నా
నాకేది అన్నా

కన్నీళ్ళు తుడిపేసి
కన్నతల్లి నవ్వేసిందీ

పాదులేకా
తీగ మొలవదు
పందిరిలేకా
పైకి పాకదు

ఎదుట ఉన్నారు
ఎందరో తల్లి దండ్రులు

పక్కనున్నారు
అందరీ కన్నబిడ్డలు

నేను చూస్తున్న
కళ్లార వాళ్ళ నవ్వులు
వాళ్ళు ముద్దార పెట్టుకునే
తీపి ముద్దులు

నాకున్న ఆశకు
నేకన్న కలలకు
అద్దాలు వాళ్ళే
అర్థాలు వాళ్ళే

నా కన్నీళ్ళు ఇద్దర్ని
కళ్ళలో కలిపేసిందీ
పాదులేకా

Literacy for a Billion

తీగ మొలవదు
పందిరిలేకా
పైకి పాకదు

పాదేమో అమ్మా
పందిరేమో నాన్నా
ఇద్దురూ కలవకుంటె
ముద్దుబిడ్డ ఎమౌతుందీ

పాదులేకా
తీగ మొలవదు
పందిరిలేకా
పైకి పాకదు

Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.